శంభో మహాదేవ

ఆదాయం : 14

వ్యయం: 11

# రాశిఫలాలు

గౌరవం: 02

అగౌరవం: 06

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**కన్యరాశి –** ఈ రాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. పనులు నిదానంగా పూర్తి అవుతాయి. ప్రతి ముఖ్యమైన పని రెండవ యత్నంలో గానీ సాధ్యపడదు. కుటుంబంలో ప్రశాంత వాతావరణం ఏర్పరచడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తారు. ఆదాయం ఉంటుంది. చేతిలో నిల్వధనం మాత్రం ఉండదు. వచ్చింది వచ్చిన విధంగానే ఖర్చు అవుతుంది. అయితే మంచి విషయాల కోసం ఖర్చు పెడతారు. పురోగతి కోసం ఖర్చు పెడతారు. మంచి పెట్టుబడుల కోసం ఖర్చుపెడతారు. సంతానంలో ఒకరిని విదేశాలకు పంపడానికి గట్టి ప్రయత్నం చేసి సఫలీకృతం అవుతారు. గురుడు అష్టమ, భాగ్య స్థాన సంచారం, రాహువు తృతీయ, ద్వితీయరాశి సంచారం, కేతువు భాగ్య అష్టమరాశి సంచారం, శని ద్వితీయ, జన్మరాశి సంచారం, సూర్య, చంద్ర గ్రహణాలు, గురు శుక్రమౌఢ్యములు ప్రధాన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. విద్యాసంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు, స్థిరచరాస్తులకు సంబంధించిన విషయాలు వ్యాపార సంబంధమైన విషయాలు కొంతవరకు పురోగతిలో ఉన్నప్పటికీ మీరు అనుకున్న స్థాయిలో ఉండవు. కొంత అసంతృప్తి ఉంటుంది. మంచి పనులకు మంచి కార్యక్రమాలకు పురోగమనానికి సంబంధించిన విషయాలలో కుటుంబంలో ఆత్మీయుల సహకారం లోపిస్తుంది. ముఖ్యమైన కార్యక్రమాల పురోభివృద్ధికి పెద్ద ఎత్తున ఋణాలు చేస్తారు. బ్యాంక్ ఋణాలు కూడా లాభిస్తాయి. పెట్టుబడి భాగస్వాములుగా చేరతాము అన్న వాళ్ళు మాట నిలబెట్టుకోలేరు. దాంతో భారం అంతా మీపైనే పడుతుంది. ధైర్యం చేసి కార్యక్రమాలను ఒంటరిగా ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నాలు చేస్తారు. ఉద్యోగ అవకాశాలు వదులుకొని వ్యాపారం వైపే మొగ్గు చూపిస్తారు. తోడబుట్టిన వాళ్ళు రక్త సంబంధీకులు కొంతమేర సహాయ పడతారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన పడతారు. వాళ్ళను ఓ దారిలో పెట్టి క్రమంలో చాలా కష్టపడతారు. అయితే సానుకూల ఫలితాలు ఉంటాయి. మొండి మనుషులలో మార్పు తీసుకురావాలని మీరు చేసే ప్రయత్నాలు వ్యర్థం అవుతాయి. సన్నిహిత సహచర వర్గానికి మీకు ఉన్నంతలోనే కొద్దిపాటి సహాయం చేస్తారు. అందుకు ప్రతిగా వాళ్ళ సహాయ సహకారాలు మీకు ఎంతగానో ఉపయోగపడతాయి. రాజకీయ పదవుల కోసం ప్రయత్నించే వారికి సొంత వ్యక్తులే పోటీ దారులు అవుతారు. ఆలోచించి ఆచితూచి మాట్లాడే మీ వైఖరి మేలు చేస్తుంది. స్టేషనరీ, ఎలక్ట్రానిక్ వస్తువులు తోలు ఉత్పత్తులతో చేయు వ్యాపారులు, బ్యూటీ పార్లర్‌లు, అలంకార సామాగ్రి వ్యాపారాలు, హెర్బల్స్ వ్యాపారాలు లాభసాటిగా నడుస్తాయి. వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారాలు కూడా లాభసాటిగా నడుస్తాయి. పండ్లు, పూలతోటలకు సంబంధించిన వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి. చలన చిత్ర పరిశ్రమ సంబంధంగా ఓ అవకాశం వస్తుంది. కొన్ని కారణాల చేత ఆ అవకాశం వద్దని నిర్ణయించుకుంటారు. శుభకార్యాలకు సంబంధించిన విషయ వ్యవహారాలు అనుకోకుండా కలిసి వస్తాయి. బరువు బాధ్యతలను దించుకుంటారు. అంతేగాక ఈ రాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరము వివాహ కాలము. దీర్ఘకాలికంగా ఉన్నటువంటి విద్వేషాలను రూపుమాపుకోవడం మంచిది. ఎన్నాళ్ళు పోరాటం చేసిన ఫలితం దక్కదు.

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

తగాదాలకు, వివాదాలకు ఇకనైనా దూరంగా ఉండండి. ప్రయోజనం లేని విషయాలను పట్టుకొని సాగదీయవద్దు. ఇతరులకు సలహాలు ఇవ్వడం వల్ల విరోధులు అవుతారు. వాళ్ళకు లేని శ్రద్ధ మీకు అనవసరము. ప్రతివాళ్ళకి సలహాలు చెబుతూ...(అడక్కుండా) విసిగిపోతారు. మీ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోండి. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోండి. ఇదే మీకు మేలు చేస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో సొంత ఇంటి కల నెరవేరుతుంది. వాహనం మార్పు చేస్తారు. విలాసవంతమైన జీవితానికి ఎంతదూరంగా ఉంటే అంతమంచిది. ఊహలు, అపోహలు వీడి నిజ జీవితంలో వాస్తవాలు తెలుసుకోవడమే చెప్పదగిన సూచన. వాయిదా పద్ధతులలో కొన్ని కొనుగోళ్ళు చేస్తారు. మొండి బకాయిలు వసూలు అవుతాయి. లక్కీడ్రాల రాకెట్ వల్ల నష్టపోతారు. మీరు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవడం వివాదాస్పదం అవుతుంది. సంతానం వల్ల ధన నష్టం కలుగుతుంది. విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. దొంగలు పొంచి ఉన్నారని గ్రహించండి. దొంగస్వామీజీల మాట విని మంచి అవకాశాలు చేజార్చుకుంటారు. వాళ్ళ వల్ల నష్టపోతారు. ఇన్‌కంటాక్స్ అధికారుల వల్ల అవినీతి నిరోధక శాఖ అధికారుల వల్ల నిష్కారణమైన వేధింపులు మొదలవుతాయి. లీజులు పొడిగించబడ తాయి. కొత్త అగ్రిమెంట్స్‌లాభదాయకంగా ఉంటాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను ఉపసంహరించి స్థిరాస్తులను కొనుగోలు చేస్తారు. చెల్లించిన బిల్లులను తిరిగి చెల్లించాలని ఒత్తిడి వస్తుంది. మీకు సొమ్ముకట్టినట్టు ఋజువు తీసుకుని నష్టపోకుండా బయటపడతారు. సన్నిహితుల అసమర్థత వల్ల తొందరపాటు తనం వల్ల మీకు రావాల్సిన ప్రయోజనాలు దెబ్బతింటాయి. ఇతరులను నమ్మి ఏపని అప్పజెప్పకూడదని అన్ని స్వయంగా పరిశీలించుకోవాలని నిర్ణయించుకుంటారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకోవాలనే ఆలోచనలు కొనసాగుతాయి. దుష్ప్రచారాలను ఏమాత్రం పట్టించుకోకుండా మీ పని మీరు చేసుకుపోవడం వల్ల మంచి ఫలితాలను అందుకుంటారు.

సభలు, సమావేశాలకు, బుక్ ఎగ్జిబిషన్స్‌కు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. సంతానం అభివృద్ధి వల్ల మీ పరపతి పెరుగుతుంది. యాంకరింగ్ రంగంలో రాణిస్తారు. బహిరంగ సభలలో మీ ఉపన్యాసాలకు మంచి పేరు వస్తుంది. అవార్డులు వచ్చినప్పుడు పొంగిపోవడం అవి రానప్పుడు క్రుంగిపోవడం మీ విషయంలో జరగదు. ధైర్యంగా కష్టసుఖాలు రెండింటిని సమానంగా చూస్తారు. చెప్పుడు మాటలు వినడం వల్ల నష్టపోవడం వల్ల ఏమాత్రం లాభం ఉండదు. దురుసుగా మాట్లాడి అయిన వాళ్ళను దూరంగా చేసుకోరు. మీ మాట తీరు మంచితనం వలన అందరిని ఆకట్టుకుంటారు. ఆటో మొబైల్స్ వ్యాపారంలో అదృష్టం కలిసి వస్తుంది. అధిక శ్రమ, వ్యూహాలు, ప్రతివ్యూహాలు లాభిస్తాయి. శాశ్వతంగా విడిపోదాం అని భావించిన కొందరు దంపతులకు చట్టపరంగా విడిపోయే అవకాశం లభిస్తుంది. ప్రేమ పెళ్లిళ్లు, పునః వివాహాలు చికాకులు అశాంతికి కారణం అవుతాయి. ఈరాశిలో జన్మించిన వారికి గ్రీన్‌కార్డు లభిస్తుంది. విదేశాలలో స్థిరచరాస్తులు కొనుగోలు చేస్తారు. తీర్థయాత్రలు, విహాయాత్రలు మానసిక ఉల్లాసానికి కారణం అవుతాయి. అధికంగా ధనం వెచ్చిస్తారు. చరిత్ర గురించి పురావస్తు విషయాల గురించి తెలుసుకోవాలని ఎంతగానో తాపత్రయ పడతారు. దానికోసం ధనం ఖర్చు పెడతారు. ఇ.యన్.టి ప్రాబ్లమ్స్, కీళ్ళ నొప్పులు ఇబ్బంది పెడతాయి. నిరుద్యోగులైన విద్యావంతులకు ఈ సంవత్సరము చాలా బాగుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. కాల్‌లెటర్స్ ద్వారా ఉద్యోగాలు వస్తాయి కాని ఉద్యోగపరంగా తృప్తి ఉండదు. కొంతకాలం ఉద్యోగం మానేసి వ్యాపారం చేస్తారు. వ్యాపారం మానేసి తిరిగి ఉద్యోగం చేయాలని నిర్ణయించుకుంటారు. సంవత్సర ద్వితీయార్థంలో ఆదాయం పెరుగుతుంది. ఆర్థిక అవకాశాలు కలిసివస్తాయి.

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

విదేశీయానానికి అవకాశం ఉంది. డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం, బంగారం, వెండి, జాతిరత్నాలు, రాళ్ళు మొదలైన వ్యాపారాలు లాభిస్తాయి.

వెనుదిరిగిన కెరటం ఉవ్వెత్తున ఎగిసిపడినట్లు మీరు వెనుకడుగు వేస్తారని భావించిన మీ శత్రువర్గపై విరుచుకుపడతారు. కాలం కలిసి వస్తే ఏదైనా చేయవచ్చు అనేది వారికి రుచి చూపిస్తారు. తుఫాన్ ముందు ప్రశాంతతమ చూసి మురిసి వైరి వర్గానికి తగిన గుణపాఠం చెప్పడంలో మీరు కృతకృత్యులు అవుతారు. కొన్ని విషయాలలో ఏకాగ్రత లోపిస్తుంది ఫ్యాషన్ డిజైనింగ్‌లో రాణిస్తారు. ఆశపెట్టుకున్న కొన్ని ప్రయాణాలు వృథా అవుతాయి. గ్రంథరచన చేయాలని సంకల్పిస్తారు. అందులో పురోగతి ఉంటుంది. లిటిగేషన్ వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి. దీంతో దీర్ఘకాలిక సమస్యలు కొన్నింటికి తెరపడుతుంది. పాత స్నేహాలు, కొత్త స్నేహాలు ఉపకరించే విధంగా ఉంటాయి. కోర్టు కేసులలో నెగ్గుతారు. ఉద్యమాల వల్ల ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ కొంత నష్టం సంభవిస్తుంది. స్నేహితుల నుండి వచ్చే చిన్నపాటి సమస్యలు విసుగు పుట్టిస్తాయి. సహోద్యోగులు మీ మీద పుట్టిస్తున్న పుకారులు వట్టివేనని ఋజువు చేసుకుంటారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే లొంగి ఉండటం, ఇతరులు చేసిన ప్రతిదానికి తల ఊపడం మీకు చేతకాదని తేల్చిపారేస్తారు. దైవానుగ్రహం ఉంటే ధర్మం నావైపే ఉంటే నాకే విచారం లేదు. పనికి రాని వాళ్ళ సహాయం అక్కర్లేదని తెగదెంపులు చేసుకుంటారు. బెదిరింపులకు లొంగరు కొంతమంది పెద్దలతో సమాజంలో పరపతి కలిగిన వాళ్ళతో విభేదాలు ఏర్పడతాయి. నిర్మోహమాటమైన మీ మాటలు, చేతలు మిమ్మల్ని రక్షిస్తాయి. మీడియావల్ల మానసిక వేదనకు గురి అవుతారు. నైతిక ధర్మం కలిగి సర్వదా మీ యందు ప్రేమానురాగాలు కలిగిన వ్యక్తులు మీ దృష్టిలో పడతారు. వాళ్ళకి ఇన్నాళ్లు సహాయ పడనందుకువిచారపడి తగిన న్యాయం చేస్తారు. ఇందువల్ల మీ వర్గం బలోపేతం అవుతుంది. ప్రతిష్టాత్మకమైన సదస్సులు, విందులు, నిర్వహించి మీ కార్యదక్షతను నిరూపించుకుంటారు. భగవంతుడిని కోరికలు అడిగే పద్ధతికి స్వస్తి చెబుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల సారాంశము కోరికలను చంపుకోవడమే అన్న కొత్త సూత్రాన్ని అవలంబిస్తారు. మీరు అడిగే ప్రశ్నలకు మీ భాగస్వాముల దగ్గర సమాధానం ఉండదు. మోసానికి సాక్ష్యం మోసమేనని అర్థం అవుతుంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటారు. మరమ్మత్తులు చేస్తారు. కొంతమందికి ఉద్వాసన చెబుతారు. ఆఖరి క్షణంలో ఉద్యోగంలో బదిలీవేటు తప్పుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో సామాజిక పరిస్థితులు కలిసి వచ్చి ఆర్థికంగా లబ్దిపొందుతారు. ఇతరులు తీసుకునే ఋణాలకు మధ్యవర్తి సంతకం చేయవలసి వస్తుంది. గతంలో కొనుగోలు చేసిన పొలాలను అమ్మాలని మీపైన ఒత్తిడి పెరుగుతుంది. ఉన్న ఆస్తులను అమ్మకూడదని నిర్ణయించుకుంటారు. చెప్పుడు మాటలు మీ కుటుంబ సభ్యుల మీద తీవ్ర ప్రభావం చూపడం మీకు సమస్యగా మారుతుంది. శృంగార సంబంధాలకు సంబంధించిన పుకారులు షికారు చేస్తాయి. గతంలో కంటే భిన్నంగా వున్న మీ ప్రవర్తన, ఆలోచనా విధానం మంచి ఫలితాలకు దారి తీస్తుంది. ప్రతిరోజు సిద్ధగంధాన్ని ధరించండి. కార్యాలయంలో ఆధిపత్య పోరు అధికం అవుతుంది. కొంతమంది ప్రవర్తన అభ్యంతరకరంగా వున్నా, ఇష్టంలేకపోయినా భరించాల్సి వస్తుంది. సమయం కోసం నిరీక్షిస్తారు. ఒక గ్రూప్‌ను విడదీసి కొంతమంది వ్యక్తులను మీ వైపు మలచుకుంటారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకొని కాలాన్ని ఆనందంగా గడుపుతారు. మీరు అభిమానించిన వ్యక్తులు ఇబ్బందులలో పడడం మానసిక బాధకు కారణం అవుతుంది. వారికి రహస్యంగా, పరోక్షంగా సహాయపడతారు. మాట మీద నిలబడే వ్యక్తిగా మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. అయితే మీకు మాట ఇచ్చిన

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

వాళ్ళు మాత్రం వాయిదాలతో కాలక్షేపం చేస్తారు. ఆర్థిక లావాదేవీలు ఏ దిశగా వెళుతున్నాయో గ్రహించడం కొంతకాలం కష్టతరం అవుతుంది. స్వయం కృతాపరాధాలు, పొరపాటు నిర్ణయాలు సంభవించకుండా జాగ్రత్త వహించండి. గ్రహణ జాగ్రత్తలు తప్పక పాటించండి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించరిడ గతించిపోయిన ఆత్మీయుల జ్ఞాపకాలు బాధిస్తాయి. ఆంతరంగిక వర్గంలో విభేదాలు, వృత్తి, ఉద్యోగాలలో సంకట స్థితి ఏదో ఒక వర్గానికి కాపు కాయాల్సిన స్థితి నుండి తప్పుకుంటారు. రెండు పడవలలో ప్రయాణం చేయడం శ్రేయస్కరం కాదని తెలిసిన ఇరువర్గాలతో శ్రేయస్కరంగా ఉంటారు. కోర్టు వెలుపల మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారానికి ఓ వర్గం మిమ్ములను ఆశ్రయిస్తుంది. చట్టం లేక నైతిక ధర్మం అనే నిర్ణయం తీసుకొనవలసి వస్తుంది. నైతిక ధర్మానికి, స్నేహానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకుంటారు. ఏది ఏమైనా కన్యరాశి వారికి మిశ్రమ ఫలితాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ రాశి వారు ఈ సంవత్సరము శక్తికంకణము ధరించడం మంచిది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి మంచి జరుగుతుంది.

**కన్యరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. సంవత్సర ప్రథమార్థ కన్నా ద్వితీయార్థం బాగుంటుంది. విద్య, వ్యాపార రంగాలలో పురోగతి ఉంటుంది. అనుకున్న చదువును కోరుకున్న చోట చదవగలుగుతారు. సంతాన పురోగతి బాగుంటంది. మీ పేరు మీద స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. మీ పేరు మీద జరిగే వ్యాపార వ్యవహారాలకు అధికారుల నుండి చిక్కులు ఏర్పడతాయి. పూల తోటలు, పండ్ల పెంపకం మొదలైనవి లాభిస్తాయి. బ్యూటీ పార్లర్, అలంకార వస్తు సామాగ్రి, విక్రయాలు, పూజా సామాగ్రి మొదలైనవి అనుకూలిస్తాయి. హోటల్ వ్యాపారం బాగుంటుంది. మీరు చదివిన చదువుకు తగిన ఉద్యోగం లభిస్తుంది. ఈ రాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరము గ్రీన్‌కార్డు లభిస్తుంది. అభిమానుల వల్ల మిత్రుల వల్ల ముసుగులో వున్న వ్యక్తుల నిజస్వరూపం కాస్త ఆలస్యంగా తెలుసుకుంటారు. దూరప్రాంత విద్య, ఉద్యోగ విషయాలు విజయవంతంగా పూర్తి అవుతాయి. మీపై వచ్చిన ఆరోపణలు నిజం కాదని నిరూపించుకోవడానికి శ్రమ,సమయం వెచ్చించవలసి వస్తుంది. మీరు ఒకదారిని అనుసరించి వెళుతుంటే మీ సన్నిహిత వర్గం మూర్ఖత్వంతో మరో దారిన వెళుతుంటారు. అతికష్టం మీద దైవానుగ్రహం వల్ల నష్టపోకుండా నిలబడతారు. ప్రతి విషయానికి ఇతరుల మీద అతిగా ఆధారపడడం మంచిది కాదని గ్రహిస్తారు. సాహిత్య. సాంస్కృతిక కళారంగాల్లో క్రీడా రంగంలో మంచి ఫలితాలు సాధిస్తారు. ఇందుకు సంబంధించి గ్రహస్థితి అనుకూలంగా ఉండి మౌఢ్యమి వచ్చినప్పుడు, గ్రహణాలు వచ్చినప్పుడు జాగ్రత్త వహించండి. ఆర్థికంగా స్వశక్తితో సాధించగలుగుతారు. స్వామీజీల ఆధ్యాత్మిక ప్రసంగాలు మిమ్ములను విశేషంగా ఆకర్షిస్తాయి. కొంతమంది దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. జీవితంలో ఓ ముఖ్యమైన వ్యక్తితో ఉన్న అనుబంధం శాశ్వతంగా చట్టపరంగా దూరం అవుతుంది. సంవత్సర ద్వితీయార్థం ఆర్థికంగా బాగుంటుంది. ఎన్ని ఉన్నా ఏదో ఒకలోటు మిమ్మిల్ని బాధిస్తుంది. అవివాహితులకు ఆకస్మిక వివాహ ప్రాప్తి, సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. పుత్రసంతానం కోసం నిరీక్షిస్తున్న వారికి కోరిక నెరవేరుతుంది. నూతన వస్త్రాలు, ఆభరణాలు తరచుగా కొనుగోలు చేస్తారు. బంధువులతో ఏర్పడ్డ విభేదాలు, అసూయా ద్వేషాలు ఇబ్బంది కలిగిస్తాయి. నిష్కారణ ద్వేషాలకు మందులేదని, మార్గం లేదని గ్రహిస్తారు. రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ లాభిస్తాయి. సమాజంలో గౌరవనీయమైన ఉన్నత స్థానాలలో ఉన్న వారే మీ పట్ల ద్వేషం

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

పెంచుకుంటారు. చిక్కులు, సమస్యలు ఏర్పడినా... ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో వాటిని ఎదుర్కొంటారు. వ్యాపారంలో మంచి అభివృద్ధి సాధిస్తారు. కళా,సాంస్కృతిక రంగాల్లో మీ ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. ప్రభుత్వ సంబంధమైన అవార్డులు లభిస్తాయి. సంతాన విషయంలో కఠినంగా వ్యవహరించండి. ద్విచక్రవాహనాలు కొని పెట్టవద్దు మొత్తం మీద ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. కొన్ని ముఖ్యమైన బాధలు తీరతాయి. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవి పూజ చేయండి. ఇంద్రాణీ రూపు మెడలో ధరించండి.


www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills

Ph: 9014126121, 040-65891748


MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved